


## ఎల్ఆర్ఎస్ నిధులతో బీటీ రోడ్డును త్వరగా వేయించాలి

**కీసర, మార్చి28, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని నాసిన్ చెరువు నుండి వికాస్‌నగర్ వరకు ఎల్ఆర్ఎస్ నిధులతో బిటి రోడ్డును త్వరగా వేయడానికి ఆమోద పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే ఆమోద పత్రాలు ఇస్తామని తెలుపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జవహ ర్‌నగర్ మేయర్ మేకల కావ్య తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

## సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- ఆత్మీయ సమ్మేళనములో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పిలుపు**

**కొందుర్గు, మార్చి 28, (ప్రభాతవార్త) :** భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని పటిష్టపర్చాలనిఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జీఎం పటేల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయనతో పాటు పార్టీ ఇంఛార్జీ ఎల్. వి. రమణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం ఆవిర్భావించి ఉద్యమం చేయగా ప్రజలు రెండు సార్లు విజయం అందించారన్నారు. పేదలకు సహాయం చేయాలనే ఆశయంతోనే ముఖ్యమంత్రి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణాను మోడల్ రాష్ట్రంగా తయారు చేశారని కొనియాడారు. కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని, పదవుల కోసం ఆశించకుండా పని చేయాలని పదవులు ఆవకాశం ఉన్నప్పుడు వస్తాయన్నారు.

# అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ముందంజ

**సిఎం కెసిఆర్ విజన్‌తో ముందుకు వెళ్తున్నారు**

**పల్లెల ప్రగతి సిఎం పాలనకు నిదర్శనం**

**రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**చేవెళ్ళ, మార్చి 28, ప్రభాతవార్త :** అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని, సిఎం కెసిఆర్ విజన్‌తో మందుకు వెళ్త రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ పల్లెల రూపురేఖలు మార్చారన్నారు. జిల్లాలోని ఉత్తమ గ్రామాలుగా ఎంపికైన పంచాయ తీలకు అభివృద్ధి పనులకు పది లక్షల రూపాయలను మంజూరు చేశా మన్నారు. పల్లె ప్రగతితో పల్లెల్లో ప్రకృతి వనాలు, నర్సరీలు, తెలంగాణ క్రీడా మైదానాలను, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీరు 24గంటల విద్యుత్, ట్రాక్టర్‌లు ట్యాంకర్‌లు వైకుంఠ దామాలు, హరితహారం వంటి సౌకర్యాల కల్పినతో గ్రామాలు అభివృద్ధి పథకంలో దూసుకుపోతున్నాయన్నారు. గతంలో గ్రామాలకు వెళ్తె ఎక్కడ పడితే అక్కడ చెత్త కన్పిస్తుంచేదని ప్రస్తుతం సిఎం కెసిఆర్ ప్రత్యేక విజన్‌తో చేపట్టిన పల్లె ప్రగతి చెత్త రహిత గ్రామాలుగా స్వచ్ఛ గ్రామాలుగా మారి పోయాయన్నారు. జిల్లాలోని సర్పంచులు అందరూ బాగాపనిచేస్తున్నారన్నారు. ఉత్తమ అవార్డులు తీసుకున్న సర్పంచులను ప్రతి ఆయాగ్రామాల సర్పంచులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. దేశానికి తెలంగాణ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అనితారెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలే యాదయ్య, కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, మహిళలకు యాభై శాతం రిజర్వేషన్‌లు కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మంగళవారం వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు సన్మానం చేసి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో, మార్కెట్ కమిటిలో యాభై శాతం రిజర్వేషన్‌లను కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. రాష్ట్రంలో మహిళా సాధికారిత దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్రంలో జడ్పీ చైర్మన్‌లుగా 60 శాతం మందిఉన్నారని, మహిళలకు ఎంతో గర్వకారణమన్నారు. రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేసేందుకు అవకాశాలు కల్పించిన సిఎం కెసిఆర్‌కు మహిళలు రుణపడి ఉన్నారన్నారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని మంత్రి కెటిఆర్ విహబ్‌లను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ అనితారెడ్డి, ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, కాలే యాదయ్య, కలెక్టర్ హరీష్, అడిషనల్ కలెక్టర్ ప్రతిక్ జైన్ తదితరులు పాల్గొన్నారు.


ఉత్తమ సర్పంచులకు అవార్డులు అందజేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, కలెక్టర్ హరీష్ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి


కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ప్రతిభ చూపిన మహిళలను సన్మానించి అవార్డులను అందజేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జడ్పీ చైర్మన్ అనితారెడ్డి


పేద ప్రజలకు ఇంటి పట్టాలను అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి, తదితరులు

## పేదలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**మంత్రి మల్లారెడ్డి**

**బోడుప్పల్, మార్చి 28 (ప్రభాతవార్త):** పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడిపల్లి మండలంలోని పేద ప్రజలకు జిఒ 58 ద్వారా ఉచితంగా మంజూరైన పట్టా సర్టిఫికేట్లను బండి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలలో ఒకటైన ఇంటి స్థలాలను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ప్రజల అవసరాలను ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తించి జనరంజకమైన పాలన అందిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, డిప్యూటీ మేయర్లు కుర్ర శివకుమార్‌గౌడ్, కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పోరేటర్లు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజమైన అర్హులకు పట్టాలు అందడంలేదంటూ పీర్జాదిగూడ బిజెపి, వామపక్ష నాయకులు, కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. బిజెపి అధ్యక్షుడు నమిలికొండ అనిల్‌రెడ్డి, మిరుపటి జైపాల్‌రెడ్డి, వామపక్ష నాయకుడు రచ్చ కిషన్ ఆద్వర్యంలో నిరసన తెలిపారు. వీరిని మేడిపల్లి పోలీసులు అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు


అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త, కౌన్సిలర్

**కొత్తూర్, మార్చి 28, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలక పరిధిలోని 6వ వార్డులో గల మంధోని బాయి మైసమ్మ ఆలయ 11వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ ధర్మకర్త విశ్వం గుప్త ఆధ్వర్యంలో యజ్ఞహోమాలతో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూర్ మున్సిపాలిటీ కమిషనర్ వీరేందర్, 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్‌ని ఆలయ ఆధర్మకర్త విశ్వం గుప్తా కౌన్సిలర్ హేమదేవేందర్ ఘనంగా సన్మానించారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఇక్కడ కొన్ని వందల సంవత్సరాల ముందు నుండే అమ్మవారు ఇక్కడ వెలసిందని, అమ్మవారు చాలా మహిమగలదన్నారు. చుట్టుపక్కల వారు చాలా మంది ప్రతిరోజు నిత్యం అమ్మవారికి పూజలు నిర్వహిస్తుంటారన్నారు. కౌన్సిలర్ హేమదేవేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ... అమ్మవారి 11వ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. గత11 సంవత్సరాలుగా అమ్మవారికి సంవత్సరం వార్షికోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈసంవత్సరం కూడా అమ్మవారి వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయన్నారు. ఈపూజా కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రజలు వేలల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ప్రజలు నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. మైసమ్మ అమ్మవారు చాలా మహిమగలదని, ప్రజల యొక్క నమ్మకం ఏ కార్యక్రమం ప్రారంభించిన మొదట అమ్మవారిని ప్రార్థించిన తర్వాతే మిగిత కార్యక్రమాలు మొదలు పెట్టుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యసాగర్‌గుప్తా, భాగ్యమ్మ, గోవింద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బ్యాంక్ సురేష్, శివయ్య, శ్రీనివాస్‌గుప్తా తదితరులు ఉన్నారు.

# నాగారంను అభివృద్ధిలో నెంబర్‌వన్‌గా ఉంచుతాం

## చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, మార్చి 28, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని వివిధ రంగాల్లో అభివృద్ధి పనుల్లో నెంబర్‌వన్ స్థానంలో ఉంచుతానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో 2023-24 సంవత్సరానికి వార్షిక బడ్జెట్‌కు కౌన్సిల్ సమావేశంలో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ వార్షిక బడ్జెట్ సమావేశంలో 33.47 లక్షల రూపాయలకు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి పన్నుల ద్వారా ఆదాయం 15.02 కోట్లు, ఇతర పన్నుల ద్వారా 11.02 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు, పట్టణ ప్రగతి ద్వారా 7 కోట్ల 30 లక్షలు కాగా ప్రారంభ నిల్వ 2.88 కోట్లు ఉంటుందన్నారు. 2023-24 వ్యయము 35.63 కోట్లు కాగా ముగింపు నిల్వ 59 లక్షలు ఉంటుందన్నారు. అయితే ఈ సంవత్సరానికి బడ్జెట్ నుండి చేయాల్సిన పనులకు ఖర్చులను ఆంచనా వేశారు. హరితహారం గ్రీన్ బడ్జెట్ కింద 2.66 కోట్లు, సిబ్బంది వేతనాలు, మున్సిపల్ నిర్వహణ, ఇతరత్ర ఖర్చులకు 10.35 కోట్లు, మున్సిపల్ వార్డులలో వివిధ అభివృద్ధి పనులకు 8.84 కోట్లు, బలహీన వర్గాల సంక్షేమం కోసం 3.26 కోట్లు, పరిపాలన, ఇంజనీరింగ్ నిర్వహణకు 3.20 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు,, పట్టణ ప్రగతికి 7.30 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణిరెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మేనేజర్ చంద్రశేఖర్, డిఈఈ రాము, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి, కౌన్సిలర్లు, కొమురెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, గూడూరు సబిత అంజనేయులు గౌడ్, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి, కౌకుట్ల మమత క్రిష్ణారెడ్డి, కొట్టె దివ్య, ర్యాల ప్రియాంక, మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, సరిత చింతల అలియాస్ సాజిదా బేగం, ఎలిజాల నాగేష్, గోక కళావతి, బదావరం తిరు వెంగళ లక్ష్మీ, బదనాపురం శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు షఫీ పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

## జాతీయ పంచాయతీ అవార్డులో గోదుమకుంటకు ప్రథమ, ద్వితీయ బహుమతులు


జాతీయ పంచాయతీ అవార్డుల్లో మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులను అందుకుంటున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి

**కీసర, మార్చి28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల్లో భాగంగా మండలంలోని గోదుమకుంట గ్రామానికి జిల్లా స్థాయిలో మొదటటి మహుమతి పంచాయతీ స్వయం సమృద్ధి మౌళిక సదుపాయాలు, రెండవది పచ్చదనం, పరిశుభ్రతపై వచ్చిన అవార్డులను మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డిలు మంత్రి మల్లారెడ్డి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంత్రి మల్లారెడ్డికి, జిల్లా కలెక్టర్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్యా, ఎంఎల్‌సి శంభీపూర్ రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి మంగతాయారు, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరథగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితర్లులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్‌డబ్బుల కోసం కన్నతండ్రిని కడతేర్చిన కొడుకు

**కేసు నమోదు..ఎస్సై రవిగౌడ్**

**కొడంగల్, మార్చి 28ప్రభాతవార్త**

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కన్నతండ్రినే కడతేర్చిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని నమ్మించేందుకు ప్రయత్నించిన కటకటాలపాలైన కసాయి కొడుకు ఉదంతం మంగళవారం కొడంగల్ మండల పరిధి లోని ఊడిమేశ్వరం గ్రామ సమీపంలో చోటుచేసు కుంది. సంఘటనకు సంభందించి ఎస్సై రవిగౌడ్ కథనం మేరకు.. బొంరాస్‌పేట్ మండల పరిధిలోని బిక్యానాయక్ తండాకు చెందిన శ్రీనివాస్‌నాయక్ ఇన్సూరెన్స్ డబ్బుల గురించి తన తండ్రి రాథోడ్ ధన్‌సింగ్‌నాయక్‌ను మంగళవారం కొడంగల్ మండల పరిధిలోని ఊడిమేశ్వరం గ్రామ శివారులోకి తీసుకువెళ్ళి రాయితో తండ్రి తలపై గట్టిగా బాదడంతో అక్కడికక్కడే తండ్రి రాథోడ్ ధన్‌సింగ్‌నాయక్ మృతి చెందాడు. అనంతరం తనతండ్రి బైక్ యాక్సిడెంట్‌లో చనిపోయినట్లు చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. ఇదే విషయమై మృతుడి రెండో కుమారుడు రాథోడ్ రవినాయక్ తన తండ్రిని తన సోదరుడు శ్రీనివాస్‌నాయక్ హత్య చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంఘటనపై హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**పేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత**

# సీఎం కేసీఆర్‌దే: మంత్రి మల్లారెడ్డి


ఇండ్ల క్రమబద్దీకరణ జీవో 58 ద్వారా లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్ల పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 28, ప్రభాత వార్త:** పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడ శివాస్ ఫంక్షన్ హాలులో మంగళవారం ఇండ్ల క్రమబద్ధీకరణ జీవో 58 ద్వారా ఘట్‌కేసర్ మండలంలో 158 పట్టాలను పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ బాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి విచ్చేసి లబ్దిదారులకు పట్టా సర్టిఫికేట్లు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ బీదలకు జీవో 58 ద్వారా పట్టా సర్టిఫికేట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఎవరైనా ఉంటే 2020 సంవత్సరం వరకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించుకున్న వారు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కోరారు. పేద ప్రజల కొరకు ఇంటింటికి తాగునీరు, సాగునీరు, అర్హులందరికీ ఫించన్లు, రైతుబంధు పథకం, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు, బీదలకు ఇండ్ల పట్టాల పంపిణీ, దళితులకు దళిత బంధు పథకం వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్‌లో 110 మందికి, ఘట్‌కేసర్ మున్సిపాల్టిలో 26 మందికి, ఘట్‌కేసర్ రూరల్ మండలంలో 22 మందికి జీవో 58 కింద మంజూరైన పట్టా సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. మరో 43 మందికి కల్యాణలక్ష్మి కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, ఆర్డీవో రవి పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, తహసీల్దార్ విజయకుమారి, కమిషనర్ ఎ. సురేశ్, కౌన్సిలర్లు ఎస్. సాయిరెడ్డి, బి. వెంకటేశ్ గౌడ్, మెట్టు బాల్‌రెడ్డి, బి. హరిప్రసాద్‌రావు, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఎం. సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అబ్బవతి నర్సింహ, బి. జగన్‌మోహన్ రెడ్డి, నర్రీ కాశయ్య, సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇళ్ళ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**కొడంగల్, మార్చి 28ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ళ పంపిణీకి అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ బుచ్చయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు డబుల్ బెడ్ రూం ఇళ్ళ పంపిణీకి గాను మంగళవారం నుంచి ఏప్రిల్ 3వ తేదిలోపు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను కొడంగల్ పట్టణంలో 12 వార్డులకు గాను ఐదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధరఖాస్తుల స్వీకరణలో భాగంగా మొదటి రోజు మంగళవారం 34 ధరఖాస్తులు రావడం జరిగిందని తహశీల్దార్ పేర్కొన్నారు.


డబుల్‌బెడ్ రూం ఇళ్ళ పంపిణీకి దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

## సమయ పాలన పాటించని అంగన్‌వాడ టీచర్లు

**పర్యవేక్షించని ఉన్నతాధికారులు, సూపర్‌వైజర్లు**

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని ఆయా అంగన్‌వాడి సెంటర్లలో టీచర్లు సమయపాలన పాటించడంలేదు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తుండంతో అంగన్‌వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు, గర్భినీలు బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిధిలోని గోపాల్‌పూర్ అంగన్‌వాడి కేంద్రానికి రావలసిన టీచర్ ఆలస్యంగా వచ్చింది, వాస్తవానికి ఉదయం 8-00 గంటలకు అంగన్‌వాడి కేంద్రంలో అందుబాటులో ఉండవలసిన టీచర్ ఉదయం 8-52 సమయం అయినా కేంద్రానికి రాలేదు, దీంతో టీచర్ కోసం పిల్లలు ఎదురుచూస్తు కూర్చున్నారు. గతంలో కూడా సెంటర్‌కు పలుమార్లు ఆలస్యంగా వస్తోందని పలువురు ఆరోపించారు. ఇది ఇలా ఉండగా పాషపూర్ అంగన్‌వాడి కేంద్రానికి టీచర్, ఆయాలు ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారు. వాస్తవానికి మద్యాహ్నం 12-30 గంటల వరకు ఉండవలసిన టీచర్, ఆయాలు ఉదయం 11-25 వరకే వెళ్ళిపోయారు. చేసేదేమిలేక పిల్లలు ఎదరుచూసి ఇళ్ళకు వెళ్ళిపోయారు. సంబందిత సూపర్‌వైజర్లతో పాటు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.
ఇట్టి విషయమై ఐసిడిఎస్ సిడిపిఓ రేణుకను వివరణ కోరగా ఇటువంటి సంఘటనలు మళ్ళి పునరావృతం అయితే సంబందిత టీచర్, ఆయాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### అన్ని వర్గాలకు సముచిత న్యాయం బిజెపితోనే సాధ్యం

**జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌కుమార్**

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:** తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి యు.రమేష్‌కుమార్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలో బిజెపి కార్యాలయంలో యువమోర్చా నాయకులు అంతారం కిరన్ అధ్వర్యంలో బారాసా, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువనాయకులు నరేష్, అనిల్, సాయిశివ, మహేష్, కిరన్‌గౌడ్, నవీన్ తదితరులు యు, రమేష్‌కుమార్ సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. ప్రధాని నరేంద్రమోడి పనితీరు, ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను చూసి బిజెపిలో చేరుతున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ ఒంటెద్దు పోకడలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. నిరుద్యోగుల, మహిళల పట్ల జరుగుతున్న సంఘటనల కు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రానున్న ఎన్నికలలో కేసిఆర్ ప్రభుత్వం కాలగర్బంలో కలిసి పోవడం ఖాయమని జోస్యంచెప్పారు. నాయకులు సుదర్శన్‌గౌడ్, రజనికాంత్, దోమ క్రిష్ణ, భద్రేశ్వర్, జహీర్, అబ్బాస్, విక్రమ్‌రెడ్డి, సతీష్, గోవింద్ ఆసావా తదితరులు పాల్గొన్నారు.

### వీఓఏ అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత

**బొంరాస్‌పేట్, మార్చి 28ప్రభాతవార్త**

బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల వీఓఏ నారాయణజీ మృతిచెందడంతో అంత్యక్రియల నిమిత్తం జిల్లా యూనియన్ కార్యదర్శి రూపుల నాయక్,జిల్లా సలహదారులు గోవర్దన్ తదితరులు మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు.వీఓఏ నారాయణజీ మృతిచెందిన విషయం తెలుసుకున్న యూనియన్ జిల్లా కార్యదర్శి రూపులా నాయక్,జిల్లా సలహదారులు గోవర్దన్,వికారాబాద్ మండల అధ్యక్షులు,ప్రభు,పుల్లయ్య తదితరులు మంగళవారం తుంకిమెట్లలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నారాయణజీ లైవ్ మీటింగ్స్,ఎస్‌హెచ్‌జీ ట్రాన్జాక్షన్స్,ప్రభుత్వ పథకాలు, అధిక పని ఒత్తిడితోనే మృతి చెందాడని వారు పేర్కొన్నారు.మృతిని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు రంచందర్,ఎల్లయ్యగౌడ్, వెంకటయ్య, శ్రీను,లాలు, చరిత తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటాం

**- షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ, శ్రీశైలంయాదవ్**

**షాద్‌నగర్, మార్చి 28, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలో ప్రధానమైన రహదారులపై ఇష్టానుసారంగా వాహనాలను రోడ్డులకు ఇరువైపులా నిలుపుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఇకపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ శ్రీశైలంయాదవ్ అన్నారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రహదారిలో దుకాణాల ముందు రోడ్డుకు ఇరువైపుల ఇష్టానుసారంగా వాహనాలను పార్కింగ్ చేసిన పలువురు వాహనదారులను చలానులు వేసి, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ శ్రీశైలం యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రధానమైన రహదారుల్లో రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా వాహనాలను నిలుపుతున్నారని, ఇలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇష్టానుసారంగా నిలుపుతున్న వాహనాల వల్ల ప్రధాన రహదారుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇకపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు చేపడుతామన్నారు. అదేవిధంగా దుకాణాల యాజమానులు సహితం తమ దుకాణాలకు వచ్చే కస్టమర్లకు ట్రాఫిక్ నిబంధలు పాటించే విధంగా సూచించాలని ఆయన దుకాణ యాజమానులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలో ట్రాఫిక్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన చైతన్యయాత్రకుఘన స్వాగతం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 28, ప్రభాత వార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయంలో అన్ని సరుకుల ధరలు పెంచారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎస్. వీరయ్య అన్నారు. సీపీఎం పార్టీ నిర్వహిస్తున్న జనచైతన్యయాత్ర మంగళవారం ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక మండల సీపీఎం నాయకులతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు జనచైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలను చైతన్యపరిచేందుకే యాత్ర చేపట్టినట్లు తెలిపారు. సీపీఎం జనచైతన్య యాత్రకు స్వాగతం పలికిన వారిలో ఆపార్టీ జిల్లా నాయకులు చింతల యాదయ్య, కోమలి రవి, ఎర్ర అశోక్, వినోద, చంద్రశేఖర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, దళిత బంధు పథకం మండల కో ఆర్డినేటర్ మేకల నర్సింగ్ రావులున్నారు.

## చిన్నమంగళారం గ్రామ ప్రభుత్వ స్కూల్‌కు గొప్ప పేరు తీసుకురావాలి

**సర్పంచ్ సుకన్య హరిశంకర్ గౌడ్**

**మొయినాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** చిన్నమంగళారం గ్రామ ప్రభుత్వ స్కూల్‌కు గొప్ప పేరుతీసుకురావాలని గ్రామ సర్పంచ్ సుకన్య హరిశంకర్ గౌడ్ 10వ తరగతి విద్యార్థులతో అన్నారు, మంగళవారం గ్రామ సర్పంచ్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు కావాల్సిన పరీక్ష కిట్టును విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులను ఉద్దేశించి చిన్న తనం నుండి మా గ్రామ పాఠశాలలో చదివి మంచి మార్కులు తెచ్చుకొని గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు, ప్రభుత్వ బడిలో చదివి ఎంతో మంది గొప్ప గొప్ప స్థాయిలో ఎదిగారని, మండలంలోని అన్ని పాఠశాలల కంటే చిన్ని మంగళారం పాఠశాలకు మంచి ఉతీర్ణత తీసుకురావాలన్నారు, జీవితంలో ఏ స్థాయికి వెల్లినా చదువుచెప్పిన గురువులను మర్చిపోవద్దని, గుర్తుచేశారు, పదోవతరగతి తరువాత ఉన్నత స్థాయిలో మీరు నిలబడితే మాకు ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు, అనంతరం వారికి పరీక్ష కిట్టును అందజేశారు, ఎంపిటీసి బట్టు మల్లేష్, ఉపసర్పంచ్ భ్యాగరి గోపాల్, పంచాయితి కార్యాదర్శి మహేందర్, పాఠశాల చైర్మెన్ బిశ్రీపతి గౌడ్, పంచాయితి కారోబార్ రాజేష్, పాల్గొన్నారు.

# దుంప పంటల విలువ ఆధారిత ఉత్పత్తులపై అవగాహన

**ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త సురేష్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త**

దుంప పంటల విలువ అధారిత ఉత్పత్తుల తయారీలో ఎస్సీ,మహిళా రైతులకు అవగాహన కల్పించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎర్రవెల్లి గ్రామంలో ఔత్సాహిక చేమ,దుంప,మోరంగడ్డ రైతులకు శ్రీకొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వ విద్యాలయంలోని కూరగాయ పరిశోధన కేంద్రం,రాష్ట్ర ఉద్యానవన,పట్టు పరిశ్రమశాఖ అద్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మహిళ సాధికారతకై దుంప పంటల విలువ అధారిత ఉత్పత్తుల తయారీలో అవగాహన సదస్సుతో పాటు ఒకరోజు శిక్షణ,దుంప విత్తన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని కూరగాయల పరిశోధన కేంద్రం రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ మాట్లాడుతు చేమ గడ్డ,మొర్రం గడ్డ సాగు వాటి పద్దతులపై విపులంగా వివరించారు.ఇవి పిండి పదార్థములను,ఖనిజాలను కలిగి,విటమిన్ ఎ,బిలను కలిగి ఉంటుందన్నారు. మానవ పోషణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుందని చెప్పారు.వరికి ప్రత్యామ్నాయంగా దుంప పంటల సాగు లాభదాయకంగా ఉంటుందని వేయడానికి రైతులు ముందుకు రావాలని ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను,పథకాలను అందిపుచ్చుకోవాలని రైతులను కోరారు.సమావేశంలో శాస్త్రవేత్త లావణ్య మాట్లాడుతు దుంప రైతులకు సాగులో సలహాలు,సూచనలు అందించారు. మార్కెట్‌లో మంచి ధర లభించిన యెడల దుంప పంటలను చిప్స్,పిండి పదార్థాలు తయారు చేసుకోవచ్చాని పేర్కొన్నారు.ఇలా తయారు చేసిన ఉత్పత్తులకు మంచి మార్కెట్ సదుపాయం కలదని చెప్పారు.మహిళా రైతులు మాట్లాడుతు తమ అనుభవాలు మిగితా రైతులతో పంచుకున్నారు.ఇలా విక్షణ పొందడం సంతోషంగా ఉందన్నారు.సదస్సు ముగింపులో శాస్త్రవేత్తలు తాము రూపొందించిన కొత్త రకం చేమగడ్డ విత్తనాలు,మోరం గడ్డ కటింగ్స్‌ను ఎస్సీ మహిళ రైతులకు ఉద్యాన అధికారులతో కలిసి పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్థానిక రైతులు,ఉద్యాన అధికారులు యు.కమల,వైజయంతి,అర్చన,హెచ్ఈఓ నర్సింహరెడ్డిలతో పాటు కూరగాయ పరిశోధన రాజేంద్రనగర్,ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళా రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు



కలెక్టరేట్‌లో గ్రామపంచాయతీలకు పురస్కారాలు అందజేసి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్సీ,జెడ్పీచైర్మన్.జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు

## అన్ని రంగాల్లో రాణిస్తున్న మేడ్చల్

**రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 28, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీల్లో మెరుగైన అన్ని సౌకర్యాలు కల్పించటంతో జిల్లా అన్ని రంగాల్లో ముందుకు రాణిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని 27 గ్రామపంచాయతీలను 9అంశాలపై ఎంపిక కావటంతో ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలు తొమ్మిది విభాగాల్లో జిల్లా స్థాయిలో జాతీయ పంచాయతీల అవార్డులు ప్రధానోత్సవకార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందిని మంత్రి మల్లారెడ్డి విచ్చేసి అందజేశారు. దీనిలో మంత్రితో పాటు ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్‌లు పాల్గొని అవార్డులను అందజేసి ఆయా ప్రజాప్రతినిధులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని సౌకర్యాలు కల్పించి చరిత్ర సృష్టించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. జిల్లా అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని దీనిలో ప్రజాప్రతినిధుల, అధికారుల పాత్ర కృషి కీలకమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగ 12,769గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామానికి పల్లె ప్రగతి కార్యక్రమం వల్ల గ్రామాల్లో పారిశుద్యం నిర్వాహణ, మొక్కల పెంపకం, తడి,పొడి చెత్త వేరు చేయటం, మిషన్ భగరథ ద్వారా మంచినీటి సౌకర్యం, ట్రాక్టర్,ట్రాలీ, వాటర్ ట్యాంకర్, డంపింగ్‌యార్డులు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి దేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టించిందన్నారు. ప్రతి గ్రామపంచాయతీని ఎంతో అందంగ తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని మంత్రి అభినందనలు తెలిపారు. అభివృద్ధికి చిరునామా తెలంగాణ రాష్ట్రం అని దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల అవార్డులకు మేడ్చల్ జిల్లాలో 9విభాగాల్లో 27 గ్రామపంచాయతీలు ఎంపిక కావటం అవార్డులు అందుకోవటం పట్ల మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. రాష్ట్రంలో దళితబంధు, గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి,షాదిముబారక్, రైతుబంధు, రైతుభీమా, వృద్దులకు,వితంతులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఆసరా ఫిన్షన్లు, కెసిఆర్ కిట్స్ పంపిణీ, సిసిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయం అందుతూ ప్రజలకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. అభినందనీయమన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల కృషి ఉందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, జడ్పీచైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్,జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, జడ్పీసిఇఓ దేవసహాయం, డిపిఓ రమణమూర్తి, డిఎల్‌పిఓ స్మిత, జిల్లాలోని జడ్పీటిసిలు,ఎంపిపిలు, సర్పంచులు,ఎంపిటిసిలు, ఎంపిడిఓలు, పంచాయతీ కార్య దర్శులు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న 27 గ్రామపంచాయతీలు ఇవే**

ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కాలకు మేడ్చల్ జిల్లాలోని 27 గ్రామపంచాయతీలు 9విభాగాల్లో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో ఎంపిక కావటంతో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు అవార్డులను ప్రధానం చేయటం జరిగింది. ఎంపికైన గ్రామపంచాయతీల్లో లాల్‌గడిమలక్‌పేట్, అనంతారం, యాద్గార్‌పల్లి, కేశవరం, రాయలాపూర్, తుర్కపల్లి, అంకిరెడ్డిపల్లి, అవుశాపూర్, మజీద్‌పూర్, తిమ్మాయిపల్లి, బాబగూడ, వెంకటాపూర్, అలియాబాద్, గోదుమకుంట, గౌడవెల్లి, మూడుచింతలపల్లి, మునీరాబాద్, కాచవానిసింగారం, కొర్రెముల, మురహరిపల్లి, లక్ష్మాపూర్, గోధుమకుంట, యాదారం, నాగిశెట్లిపల్లి, శ్రీరంగవరం, పొన్నాల్, ఘనపూర్ గ్రామపంచాయతీలు ఉన్నాయి.

## పభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలి**

**ఎల్.రమణ,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్, మార్చి 28 ప్రభాతార్త :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమపథకాలు తెలంగాణలో సీఎం కెసిఆర్ అమలు చేస్తూ దేశంలో ఆదర్శంగా నిలుస్తున్నారని వారన్నారు. కడ్తాల్ పట్టణంలో మంగళవారం ఎంబిఎ గార్డెన్‌లో కడ్తాల్ మండలం టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్ అధ్యక్షతన నిర్వహించిన టిఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా టిఆర్‌ఎస్ ఇంఛార్జి ఎల్ రమణ, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు,2000ల నుంచి 3000ల వరకు పెన్షన్ ఇస్తున్నట్లు రైతులకు పంట పెట్టుబడి కింద రైతుబంధు, అకారణంగా రైతు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రైతుభీమా అందించి వారి కుటుంబానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ అని వారన్నారు. బిజెపి నేతలు కెసిఆర్ కుటుంబంపై అనవసర విమర్శలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఈ సందర్భంగా వారన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్ నాయక్,ఎంపిపి కమ్లిమొత్యనాయక్, ఆమన్‌గల్ మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు కమిటి అధ్యక్షులు జోగువీరయ్య, నిట్ట భాస్కర్‌రావు, రవి, నారాయణ, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపిలు బవండ్ల ఆనంద్‌కుమార్, అనంతరెడ్డి, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మినరసింహరెడ్డి, భారతమ్మ నరసింహగౌడ్, సులోచన సాయిలు, ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్, గోపాల్, ప్రియా రమేష్, లయక్ అలీ, నాయకులు లాలయ్యగౌడ్, గూడూరు భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, ఇర్షద్, అంజి, రామకృష్ణ ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

## వైద్య కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టర్‌లతో మంత్రి హరీష్‌రావు వీడియే కాన్ఫరెన్స్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** జిల్లాలో చేపడుతున్న నూతన వైద్య కళాశాలల ఏర్పాటు పనులను వేగవతం చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మిస్తున్న 9వైద్య కళాశాల పనుల పురోగతిపై ఆయా జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీలతో కలిసి మంగళవారం వీడియే కాన్ఫరెన్స్ ద్వార సమీక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతననంగా మంజూరైన వైద్య కళాశాలలు ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులను నిర్వహించుకునే విధంగా జిల్లా కలెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈ సంవత్సరం జూలై మాసం నుండి ప్రారంభమయ్యే తరగతులకు అనుగుణంగా నిర్మాణపు పనులకు వేగవంతంగా పూర్తి చేసేలా సమిష్టిగా కృషి చేసి కళాశాలను త్వరగా ప్రారంభిస్తే జిల్లాకు మంచి పేరువస్తుందని తెలిపారు. ప్రతి రోజునిర్వహించే పనులను పరిశీలించేలా ఓ ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి వారం ఆయా జిల్లా కలెక్టర్లు ప్రతి వారం చేపట్టిన పనులను పరిశీలించాలని తెలిపారు. వైద్య కళాశాలల పనులను జాతీయ వైద్య కమిషన్ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని మంత్రి అన్నారు. వైద్య కళాశాలలో అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియ నెలన్నర కాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. కళాశాలల నిర్మాణానికి ఏప్రిల్ మాసం చాలా కీలకమని, ప్రతి రోజు యుద్ద ప్రాతాపదికన పనులు చేపట్టాలని ఆయన సూచించారు. జూలై నుండి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారంభం అయ్యే నేపథ్యంలో, వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసి నుండి అనుమతి సాధించాలని మంత్రి పేర్కొన్నారు. వైద్య కళాశాలలో చదివే పిల్లల కోసం ప్రత్యేకంగా 60మంది మహిళలు, 40మంది పురుషులకు సరిపడే విదంగా అన్ని సౌకర్యాలతో హాస్టల్ భవనాలు సమకూర్చాలని తెలిపారు. అదేవిదంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ద వహించి విజయవంతం చేయాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో గర్భిణీల కోసం టీఫా స్కానింగ్ యంత్రం అందుబాటులో ఉంచడం జరిగిందని, గర్భిణీ మహిళలు పరీక్షల నిర్వాహణకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో స్కానింగ్ చేయించుకునేలా చూడాలని తెలిపారు. ఆకస్మిక గుండెపోటు నివారణకు చేపట్టిన సిపిఆర్ శిక్షణ వివిద వర్గాల ప్రజలకు పకడ్బందీగి అందించాలని అన్నారు. సాధారణ ప్రసవాలు చేపట్టాలని, న్యూట్రీషియన్ కిట్స్ అన్ని జిల్లాలలో అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. వీడియే కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తరగతి గదుల పనులు పురోగతిలోఉన్నాయని, ఏప్రిల్ 15వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులలో భాగంగా మొదటి, రెండు అంతస్తులలో ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ పనులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ మాట్లాడుతూ.. నిర్మాణపు పనులను అలాగే వసతి గృహానికి అవరమైన భవనాలను పరిశీలించడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సహకారంతో సకాలంలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహులశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పాల్వాన్‌కుమార్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ శ్రీనివాసులు, డీఈలు రవీందర్, లక్ష్మినారాయణ, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ రవీందర్‌రెడ్డి**

**తాండూరు, మార్చి 28, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్‌రెడ్డిలు తెలిపారు. తాండూరు పీపుల్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వేసవి శిభిరంలో భాగంగా 6వ రోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. అదేవిదంగా ఎన్ఎస్ఎస్ ఓయు ఆదేశాల మేరకు గ్రామంలో నిరుద్యోగ సర్వే నిర్వహించి రగామంలో ఇంటింటికి వెళ్లి నిరుద్యోగుల సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఇంచార్జ్ మంజులబాయి, స్వాతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

### టెన్త్ విద్యార్థులకు ఏగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 28, ప్రభాత వార్త:** పదవ తరగతి పరీక్షల్లో కొర్రెముల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల జడ్పీ పాఠశాలలో మంగళ వారం పదవ తరగతి విద్యార్థులకు వైయస్ఆర్ ట్రస్ట్ తరపున ఏగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కొర్రెముల జడ్పీ పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని అన్నారు. మంచి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇటు పాఠశాలకు అటు తల్లితండ్రులకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సురేశ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, నాయకులు బస్వరాజ్ గౌడ్, బాలు యాదవ్, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





సత్యాగ్రహ దీక్షను చేస్తున్న చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్‌స్వామి, వసంతం, సత్యనారాయణ

## రాహూల్ గాంధీ దేశానికి కాబోయో ప్రధాని

**-కాంగ్రెస్‌కు దక్కుతున్న ప్రజల మద్దతు**

**-బిజెపి ప్రభుత్వంను గద్దేదింపడమే లక్ష్యం**

**-డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి**

**చేవెళ్ళ,మార్చి 28, ప్రభాతవార్త :** దేశానికి కాబోయో ప్రధాని రాహూల్ గాంధీనేనని,కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజల మద్దతు చూసి పిఎం మోడీ భయపడిపోతున్నారని డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో సత్యాగ్రహ దీక్షను చేశారు. ఈ సందర్భంగా డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వంను గద్దేదింపడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రజాస్వామ్యానికి రాజ్యంగ విలువలు లేకుండా చేస్తున్నారన్నారు.రాహూల్ గాంధీపై వెటు వేసి పిఎం మోడీ తన పతనంను తానే తెచ్చుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి దక్కుతున్న ప్రజాదరణనుచూసి బిజెపి ప్రభుత్వం ఓర్వలేకనే రాహూల్ గాంధీని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాతనే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసి దేశ సంపదను అంబానికి అప్పనంగా కట్టబేడుతున్నారన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఘనద కాంగ్రెస్ పార్టీదేనన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి అభివృద్దిని మరిచి ప్రతిపక్ష పార్టీలను వెదించడమే పనిగా పెట్టుకుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒంటేద్దుపోకడలు పోతుందన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి ప్రభుత్వంను వ్యతిరేకిస్తున్నారని, పరువు నష్టం కేసులో రాహూల్ గాంధీకి శిక్ష పడ్డ 24 గంటల్లోపే పార్లమెంట్‌లో లోక్ సభ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడం కక్ష్య సాధింపు చర్యలేనన్నారు. దేశ వ్యాప్తంగా రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో కార్యక్రమానికి విశేష స్పందన లబించినందుకు ప్రతి పక్షాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వంకు గుణ పాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కమిటి చైర్ సర్సన్ సత్యనారాయణరెడ్డి,నియోజరవర్గ సీనియర్ నాయకులు భీంభరత్,దర్శన్,ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దేలశ్రీనివాస్, చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, డిసిసి ఉపాద్యక్షుడు బండారి అగిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్యగౌడ్, యాలాల మహేశ్వర్‌రెడ్డి, శెట్టి మధుసూదన్ గుప్తా, సిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, పల్గుట్ట మజీ సర్పంచులు నర్సింలు,ఇబ్రహింపల్లి మల్లేష్ యాదవ్,సీనియర్ నాయకులు న్యాలట బాలయ్య, పల్గుట్ట మల్లారెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీశైలం యాదవ్, సీనియర్‌నాయకులు ఉదయమోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి,ప్రభాకర్, మల్లేష్, నర్సింలు, మాణయ్య, చంద్రశేఖర్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఘనంగా వ్యవసాయం పండుగ

**ఘట్‌కేసర్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం మంగళవారం సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభం కాగానే సొసైటీ మేనేజర్ రత్న జయప్రకాష్ సంఘం అర్థ సంవత్సర నివేదికను చదివి వినిపించారు. రైతుల పంట ఋణాలు, బంగారు ఋణాలపై వడ్డీ తగ్గించాలని, ఋణమాఫీ చేయాలని, ఇతర సమస్యలను సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ఈసందర్బంగా మంత్రితో పాటు విచ్చేసిన ప్రజాప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. అంతకు ముందు సభలో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, చైర్మన్ రాంరెడ్డి, డైరక్టర్లులు ప్రసంగించారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాలంలో రైతులు ఎరువులు, విత్తనాలు, సబ్సీడీలు, ఋణాలకు ఇబ్బందులు పడుతుండేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలు తీరాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు, రైతుభీమా, గిట్టుబాటు ధర కల్పించారని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి రూ.10 వేలు అందిస్తున్నామని, రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా సాగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను, సీఎం కేసీఆర్‌ను పొగుడ్తూ మంత్రి చేసిన ప్రసంగానికి బిజెపి నుంచి నిరసన సెగ వచ్చింది. సభలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, నాయకులు కట్ట హరినాథ్‌రెడ్డిలు లేచి మంత్రి ప్రసంగానికి అడ్డుతగిలారు. వేదికపై నుంచి మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ అంజనేయులు బిజెపి నాయకుల వద్దకు వెళ్లి దుర్బాషలాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మంత్రి వారిని పట్టుకొని పొమ్మని పోలీసులను ఆదేశించడంతో మహిపాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డిలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డికి సీఐ అశోక్‌రెడ్డికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బిజెపి నాయకులు దామోదర్‌రెడ్డి, బసవరాజుగౌడ్, బెలే సురేశ్‌లకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వావాదం జరిగి గంధరగోళం ఏర్పడింది. తీవ్ర గంధరగోళం మధ్య మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగించి ముగించారు. గతంలో శివారెడ్డిలోని ఎస్‌విఎస్ గార్డెన్‌లో జరిగిన సమావేశం కూడా బిజెపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వావాదం జరిగి గంధరగోళంగా ముగిసిన విషయం విధితమే. మంత్రి రాక ముందు సజావుగా సాగిన సభ మంత్రి ప్రసంగంతో వెడెక్కి గంధరగోళంగా ముగియడం పరిపాటిగా మారింది. ఈసభలో మున్సిపల్ చైర్‌పర్సన్లు ముల్లి పావనియాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మండల రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు డొంకెన బిక్షపతిగౌడ్, వైస్ ఎంపిపి కర్రె జంగమ్మ, సొసైటీ వైస్‌చైర్మన్ బద్దం అనంతరెడ్డి, సర్పంచ్ చిలుగూరి మంగమ్మ, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



నందిగామ ప్రాథమిక పాఠశాలలో రాగిజావ పానీయాన్ని విద్యార్థులకు అందజేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు

## రాగిజావతో ఆరోగ్యంతోపాలు దృఢత్వం

**పాఠశాలలో రాగిజావ ప్రారంభించిన జెడ్పీవైస్ చైర్మన్**

**నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త**

చిన్నారిబాలబాలికలు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు మంగళవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ స్థానిక సర్పంచ్ జిల్లెల వెంకటరెడ్డితో కలిసి రాగి జావను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్‌చైర్మన్ ఈట గణేష్ మాట్లాడుతూ పిల్లలకు రాగిజావ పానీయం ఆరోగ్యంతో పాటు దృఢత్వంగా పెరగడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. హైదరాబాద్ అన్నపూర్ణ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ రాగిజావపానీయాన్ని అందరూ తాగుతూ చక్కగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.కుమార్‌గౌడ్, షాద్‌నగర్ ఏఎంసి మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నయ్యగౌడ్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎ.వి దినేష్,విద్యాకమిటీ చైర్మన్ కోర్నర్సింలు, వార్డు సభ్యులు ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమృతమూర్తికి అశ్రునివాళి

**శ్రద్ధాంజలి ఘటించిన పలువురు రాజకీయ ప్రముఖులు**



విమలాదేవికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న సరోత్తంరెడ్డి-భారతి దంపతులు

**నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త**

ఎప్పుడు నవ్వుతూ నిర్మలమైన మనస్సుతో పలకరిస్తూ సామాజిక సేవలో వెలుగొందుతున్న ప్రముఖ సామాజిక వెత్త చెరుకు సరోత్తంరెడ్డి తల్లి విమలాదేవి దశదిన కర్మలో పాల్గొన్న పలువురు రాజకీయ ప్రముఖులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు. మంచికి మారుపేరుగా నిలిచి అన్నార్థులకు ఆకలిదప్పులు తీర్చిన మానవతా అమృతా మూర్తి విమలాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చెరుకు మాధవరెడ్డి-భారతి చెరుకు సత్యనారాయణ రెడ్డిలు రేణుక, చెకుకు మధుసూదన్‌రెడ్డి-సరోజ, చెరుకు సరోత్తంరెడ్డి-భారతి దంపతులు వెలపాటి సంధ్య శ్యామ్‌సుందర్‌రెడ్డిలతో పాటు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, ఉమ్మడి నందిగామ కొత్తూరు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సందర్శన



మొక్కలు నాటుతున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి,ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**కీసర,మార్చి28,ప్రభాతవార్త:** కరీంగూడ గ్రామాభివృద్దిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొనడం అభినందించదగ్గ విషయమని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ 2వ విభాగం విద్యార్దినులు వారం రోజుల శిక్షణ,సేవ శిబిరం ఎన్‌ఎస్‌ఎస్ అధికారి మల్లిక ఆద్వర్యంలోఎన్‌ఎస్‌ఎస్ విద్యార్దులు చేస్తున్న పనులను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ జాతీయ సేవ చేయటంలో విద్యార్దుల పాత్ర గురించి తెలుసు నన్నారు. గ్రామంలో చేస్తున్న అభివృద్ది పనుల గురించి విద్యార్దులకు వివరించారు.ప్రాధమిక పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం,గ్రామ పరిధిలోని పల్లె ప్రగతి వనంలో మొక్కలకు పాదులు తీయడం,నీళ్ల పట్టడం,ఎండు టాకులు తీసివేయడం వంటి పనులను విద్యార్దులు చేయడం జరిగిందని తెలిపారు.ఈ శిబిరాన్ని తమ గ్రామంలో పెట్టడం చాలా సంతోషంగా ఉందని సర్పంచ్ ఆనందం వ్యక్తం చేశారు,

## తట్టెపల్లి మండల సాధన కోసం మద్దతిస్తా

**మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి**



మాట్లాడుతున్న పి.లక్ష్మారెడ్డి

**పెద్దేముల్, మార్చి 28, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు తాను పూర్తి మద్దతిస్తానని, అవసరమైతే పిఏసిఎస్ చైర్మెన్ పదవికి రాజీనామా చేస్తానని మాజీ డిసిసిబి చైర్మెన్ పి. లక్ష్మారెడ్డి అన్నారు. గతంలో కొన్ని నెలల పాటు తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలంటు అడ్కిచెర్ల, పాషపూర్, బాయిమీది తాండా, ఊరెంటితాండా, ఓంలానాయక్‌తాండా, రచ్చకట్టతాండా, బండమీదిపల్లి, సిద్దన్నమడుగుతాండా తదితర గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు ధర్నా చేపట్టిన విషయము తెలిసిందే. అయితే మళ్ళీ తెరపైకి తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు పలువురు చర్చించిన అనంతరం మీరు కూడా మద్దతు ఇవ్వాలని పి.లక్ష్మారెడ్డిని, సొసైటి డెరెక్టర్లు,సభ్యులు, ప్రజాప్రతినిధులు కోరగా ఆయన పైవిధంగా స్పందించారు. ఈ సందర్బంగా పిఏసిఎస్ చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడంలో తాను ఏనాడు వ్యతిరేకిని కానని,మండల ఏర్పాటు కోసం తట్టెపల్లి పరిసరాల సర్పంచ్‌లు, యంపిటిసిలు రాజీనామాలు చేస్తే అందుకు తాను కూడా తన పదవికి రాజీనామా చేసేందుకు సిద్దంగా ఉన్నానని తేల్చిచెప్పారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కార్యచరణను రూపొందించాలని, అందుకు అయ్యే ఖర్చు కూడా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంపిటిసి శంకర్, సొసైటి వైస్ చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్లు బస్వరాజ్, నాయకులు జగన్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా

పెద్దేముల్ మండలం తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. మొత్తము 2100 మంది సభ్యులకు గాను కనీసం 210 సభ్యులు హాజరు కావలసి ఉండగా, 115 మంది సభ్యులు మాత్ర మే హాజరు కావడంతో సమావేశం వాయిదా వేసారు.

# ఆత్మ విశ్వాసంతో పదిలో ప్రతిభ చాటాలి

**వార్షికోత్సవ సమావేశంలో సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి**

**నందిగామ, మార్చి 28, ప్రభాతవార్త**

కృషి పట్టుదల సాధించాలనే తపనతో కష్టమని కాకుండా ఇష్టంతో చదివి రెట్టింపు ఆత్మవిశ్వాసంతో పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చాటాలని నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి విద్యార్థులకు పిలుపు నిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన నందిగామ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సంక్షేమ పథకాల స్పూర్తి ప్రధాత సీఎం కేసీఆర్ హయాంలో మనూరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల రూపురేఖలు మారాయని ఆయన కితాబిచ్చారు. పదవ తరగతి విద్యార్థులు చక్కగా సమయం వృధా కాకుండా చదవి పదికి పది సాధించి తల్లిదండ్రులకు , పాఠశాలకు, మండలానికి, జిల్లాకు రాష్టానికి మంచిపేరురు తేవాలని కోరారు. పాఠశాల ఆవరణలో త్వరలోనే చదువులతల్లి సరస్వతీ విగ్రహాన్ని జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్‌తో కలిసి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెకొండ కుమార్‌గౌడ్, ఎంఎంసి మాజ చైర్మన్ నారాయణరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు, వైస్ చైర్మన్ భాగ్యమ్మ, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థుల వార్షికోత్స వంలో మాట్లాడుతున్న సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి తదితరులు

# గ్రామాల అభివృద్ధికి సిఎం కేసిఆర్ పెద్దపీట

**కందుకూరు జెడ్పీటిసి బొక్క జంగారెడ్డి**

**కందుకూరు, మార్చి 28, ప్రభాతవార్త:** గ్రామీనాభివృద్ధికి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కు తుందని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిదిలోని కందుకూరు గ్రామంలో ఎన్నాఇజిఎస్ పథకం కింద కందుకూరు గ్రామంలో రూ 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులను స్తానిక సర్పంచ్ శమంతకమని, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్ రెడ్డి, ఎంపిటిసి యస్ రాజశేకర్‌రెడ్డి లతో కలసి ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి విషేశకృషి చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామాన్ని తన పుట్టింటిలా గుర్తించుకుని అయా గ్రామాలకు కావలసి అవుసరాలు తీర్చడంలో ముందుంటుం న్నారన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మిషన్ భగీర కార్యక్రమాన్ని చేపట్టి అడపడచులకు ఇచ్చిన హామీని అమలుచేసి దేశానికే అదర్షంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. అదేవిదంగా గ్రామాలలో పల్లె ప్రగతి కార్యక్రమాలద్వారా గ్రామాలను పట్టనాలకుదీటుగా నిలుపుతున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలలో అవగాహన పెరిగిందని ప్రభుత్వలకు తోడ్పాటు ప్రజల సహకారం ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. కందుకూరు గ్రామంలో ఒకేసారి రూ 40 లక్షలరూపాయలతో సిసి రోడ్లను నిర్మించు కోవడం గ్రామాభివృద్ధికి నిదర్షనమన్నారు. మంత్రి సబితారెడ్డి సహకారంతో కందుకూరు మండలాన్ని అదర్షవంతంగా నిలపడం జరుగుతుందని ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్గీ నియోజకవర్గం యువజనవిభాగం వర్కింగ్‌ప్రసిడెంట్ తాళ్ళకార్తీక్, సోషల్‌మీడియా కన్వీనర్ బి.దీక్షిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటయ్య, వార్డు సభ్యులు మోహన్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, వెంకటేష్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, రాకేష్, గణేష్, రమాకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మానం పనులను ప్రారంభించిన జడ్పిటిసి



ముున్సిపల్ 8వ వార్డులో కుక్కలను పట్టిసున్న కౌన్సిలర్ సంపసబోలు హరిగౌడ్

## కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం

**కీసర,మార్చి28,ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలర్ సంపనబోలు స్వప్న హరిగౌడ్ తెలిపారు.మంగళవారం వార్డులోని వివిద కాలనీలలో తిరుగుతున్న వీధి కుక్కలను బ్లూక్రాస్ ఆద్వర్యంలో పట్టుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్బంగా కౌన్సిలర్ మాట్లాడుతూ త్వరలోనే వివిద కాలనీలలో తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరుగుతుందన్నారు.ప్రజలు చిన్న పిల్లలను వీధుల్లోకి ఒంటరికి పంపకూడదని కోరారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు

**కీసర,మార్చి28,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని సర్పంచ్ పుట్ట రాజు ముదిరాజు అన్నారు.మంగళవారం యాద్గార్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు. చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు.ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు.అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు.తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు.మండలంలోని పలు గ్రామాల్లోని పేద,మద్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజులు పాటు నిర్వహించి మందులు,కంటి అద్దాలను అందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తర్రె మల్లేష్,ఎంపిటిసి జూపల్లి వెంకటేష్,వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మించిన ఆనందం మరొకటి లేదు

**కీసర,మార్చి28,ప్రభాతవార్త:** ఆరోగ్యానికి మించిన ఆనందం మరొకటి లేదని సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ అన్నారు.మండల కేంద్రమైన కీసర గ్రామంలో శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంపై అవగాహన నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ చిరుధాన్యాల వాడకం వల్ల ఉపయోగంపై పోషణ పక్షంలో చిన్నారులకు ఆహరంగా చిరుధాన్యాలు అందిచడం వాటి ప్రయోజనంపై తల్లులకు వివరించారు.ఆరోగ్యానికి చిరుధాన్యాలు సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయని తెలిపారు.ప్రతి రోజు చిరు ధాన్యాలు ఆహరంలో భాగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర అభియాన్ అధికారులు గిరిజాదేవి,ప్రశాంతి, అంజమ్మ, వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కు మార్,బొట్టు రమేష్,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

## గుడి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**కొత్తూర్, మార్చి 28, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ తండాలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్, జగదాంబిక అమ్మవారి నూతన ఆలయ స్లాబ్ పనులను ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి పూజచేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణానికి రూ.5లక్షలు విరాళంగా అందజేసిన అంగోత్ నరేష్ మేనమామలు రామావత్ మహేశ్వర్‌నాయక్, రామావత్ మహేందర్ నాయకులను ఎంపీపీ అభినందించారు. గుడి నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మల్లాపూర్ తండా సర్పంచ్ రవినాయక్, ఉపసర్పంచ్ దశరథ్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ పూజారి పాండునాయక్, మాజీ సర్పంచ్ రాందాస్‌నాయక్, చైర్మెన్ నారాయణ, మక్తగూడ బి.రాజు, శంకర్‌నాయక్, గ్రామ పెద్దలు మాన్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, రవి, భాస్కర్, సూర్య, మాజీ ఎంపీటీసీ రాధాలక్ష్మణ్, పి.రాము, ఎం.భాస్కర్, శంకర్, నరసింహ, రాందాస్, దశరథ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం



వీధి నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

**కొత్తూర్, మార్చి 28, ప్రభాతవార్త :**

కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని పురపాలక కార్యాలయం వద్ద వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో పి.భీమయ్యగౌడ్ పర్యవేక్షణలో గురువారం ప్రారంభమైన శ్రీరేణుక ఎల్లమ్మ స్టేజి నాటకం గత ఐదు రోజులుగా కొనసాగి చివరిదైన మూడవ భాగం సోమవారం ముగిసింది. ఈ వీధి నాటకానికి ప్రజలు విశష సంఖ్యలో హాజరై చివరి వరకు వీక్షించారు. ఈసందర్భంగా వీరాంజనేయ భజన మండలి సభ్యులు మాట్లాడుతూ.... తరతరాలుగా సంప్రదాయబద్ధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవితాలలో చెరగని ముద్ర వేసుకున్న సంప్రదాయ కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కాబట్టి ఈ వీధి నాటకాలు అనేకలను సజీవంగా ఉంచేందుకు తమ శయశక్తుల కృషి చేస్తున్నామని ప్రజలు కూడా ఈ నాటకాలను వీక్షించి వీటిని కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్ర మంలో వీరాంజనేయ భజన మండలి సభ్యులు అర్జునయ్యగౌడ్, శంకర్, యాదగిరిచారి, రఘుపతిగౌడ్, పిట్టల బాల్‌రాజ్‌గౌడ్, జండగూడెం గోపాల్‌గౌడ్, మంగలి కృష్ణయ్య, యాదగిరిగౌడ్, మల్లేష్, ఎల్.యాదగిరి, వెంకటయ్య, కిష్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతిగౌడ్, విష్ణుచారి, బాల్‌చారి, చంద్రయ్య,సత్యనారాయణ, భజన మండలి సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు ప్యాడ్లను అందజేస్తున్న ఎంపిపి మల్లేశం,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్

## పరీక్ష ప్యాడ్లు అందజేసిన ఎంపిపి

**పూడూరు, మార్చి 28, ప్రభాతవార్త :** విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలురాస్తే మంచి ఫలితాలువచ్చే అవకాశం ఉందని ఎంపిపి పూడుగుర్తి మల్లేశం పేర్కొన్నారు. పూడూరు మండలం పరిధిలోని ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్ ఆర్థిక సాహాయంతో మంగళవారం విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు ముందుకు వస్తారన్న ఉద్దేశంతో సిఎం కెసిఆర్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించినవారే ఉన్నత శిఖరాలకు ఎదిగారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి,నాయకులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించాలి



విద్యార్థులకు రాగిలడ్డు పంపిణీ చేస్తున్న ఎంపిపి యాదమ్మ

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 28,(ప్రభాతవార్త):** విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపిపి యాదమ్మ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహంలో అయూష్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు చురుకుగా ఉండాలంటే వారు తీసుకునే ఆహారం నాణ్యంగ ఉండాలని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం ద్వార అందిస్తున్న ఆహారం మెను ప్రకారం అందించాలని ఆమె పెర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు రాగిలడ్డును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంఈఓ కిష్టారెడ్డి, డాక్టర్ పరమేష్‌నాయక్, డాక్టర్ వసంతరావు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థులతో ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 28,(ప్రభాతవార్త):** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయమ్మ అన్నారు. మంగళవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు విడుకోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విజయమ్మ ప్యాడ్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులందరు వంద శాతం మార్కులు సాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహులు, సర్వమంగళ, విజయ్‌కుమార్‌రెడ్డి, మరియమ్మ, ప్రకాష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జాతీయ సేవ విభాగం శిక్షణ శిబిరం



జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ ఆండాలు మల్లేష్

**కీసర,మార్చి28,ప్రభాతవార్త:** రాంపల్లిదాయర గ్రామంలో మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కాళాశాల జాతీయ సేవ విభాగం ఆద్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరం మంగళవారం 5వ రోజుకు చేరింది.గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మూఢ నమ్మకాలను నిర్మూలించడానికి బిబి షా మ్యూజిక్ షో అందిరిని అలరించిందన్నారు.సమాజంలో చేతబడి,భాణామతి ఇలాంటివి లేవని ప్రజల యొక్క మానసిక స్దితిని బట్టి ప్రజలను దోచుకుంటున్నారని అన్నారు.చేవేళ్ల దక్ష కూచిపుడి నృత్యం గ్రామస్తులందరిని మెప్పించింది.అనంతరం గ్రామ సేవలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ విదార్దులను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ విభాగం ఉస్మానియా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ సావిన్ సౌద,కళాశాల ప్రిన్సిపల్ శైలజ,సేవా విభాగం డాక్టర్ రమేష్,ఉపసర్పంచ్ గాడి రాము,వార్డు సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

